# "ఈ-రూపీ" వస్తోంది!

## ఇక మీ డబ్బుల పై నియంత్రణ మీది కాదు! ప్రభుత్వానిది!!!
## ఆశ్చర్యంగా ఉందా? ఇదేదో ఫేక్ న్యూస్ అనుకుంటున్నారా ?

**కానే కాదు. పూర్తి వాస్తవం. ఇది ఇప్పటికే మొదలైంది.**

**ఈ రూపీ పైలట్ ప్రాజెక్ట్ మొదలైంది.**

ఈ మధ్య మన ప్రధానమంత్రిగారు, ఇప్పుడు నోట్లు ప్రింట్ చెయ్యటానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి, ఈ నోట్లని ప్రింట్ చెయ్యటం ఆపేస్తే ఆ డబ్బులు పేద వాళ్ల బాగు కోసం ఉపయోగించవచ్చు, ఇక మనం పూర్తిగా డిజిటల్ మోడ్ లోకి మారాలి, కాష్ లెస్ సిస్టం అంటే నోట్లు లేని వ్యవస్థకి మారాలి అంటున్నారు. అంటే పూర్తిగా భౌతిక నగదు అనేది లేకుండా, డిజిటల్ నగదు తీస్కువస్తున్నారు. దీని పేరు "ఈ రూపీ". ఇది ఇప్పటికే కొన్ని బ్యాంకుల్లో పైలట్ ప్రాజెక్ట్ గా మొదలు పెట్టారు.

ముందు నగదు / నోట్ల నుంచి డిజిటల్ పేమెంట్ వైపు తీసుకెళ్ళారు. అప్పుడు కేవలం పెద్ద నోట్లు రద్దు చేసారు. ఇప్పుడు మొత్తం నోట్ల రద్దు చేసేద్దాం అంటున్నారు. ఇప్పుడు మనకి ఉన్న డిజిటల్ పేమెంట్ నుంచి నెమ్మదిగా మనని డిజిటల్ కరెన్సీ "ఈ-రూపీ" వైపు తీసుకుని వెళ్తున్నారు. అయితే ఏంటి, ఇప్పటికే మనం phonepay, paytm, gpay, నెట్ బ్యాంకింగ్ అన్ని చేస్తున్నాం గదా, మరి దీని గురించి ఎందుకు భయపడాలి? దానికి, దీనికి ఉన్న ముఖ్యమైన తేడా – **ఇది డిజిటల్ కరెన్సీ. ఇది ప్రోగ్రాం చేసిన కరెన్సీ**. ఈ ప్రోగ్రాంల స్విచ్ మన సెంట్రల్ బ్యాంకు అంటే మన RBI చేతిలో ఉంటుంది తద్వారా మన గవర్నమెంట్ చేతిలో ఉంటుందన్న మాట.

ఇప్పటివరకు ఉన్న డిజిటల్ పేమెంట్ అంటే GPAY, RUPAY, PAYTM వంటి వాటితో మనం ఏదైనా వస్తువు కొంటె, లేదా ఎవరికైనా డబ్బులు ఇస్తే, దాని రికార్డ్స్ మన బ్యాంకు వద్దనే ఉంటాయి. రోజు ముగిసిన తరువాత, ఒక బ్యాంకు నుంచి, ఇంకో బ్యాంకు మధ్య ఎన్ని లావాదేవిలు నడిచాయో వాటి మొత్తం నగదు విలువ ఎంత ఉందో రిజర్వు బ్యాంకుకి సమాచారం వెళ్తుంది. కాని ఇప్పుడు "ఈ-రూపి" ద్వారా ప్రతి యొక్క కొనుగోలు, అమ్మకం, నగదు బదిలీ వివరాలు రిజర్వు బ్యాంకుకి తెలుస్తాయి. ఎలా అంటే ఈ డిజిటల్ కరెన్సీ (ఈ-రూపీ) యొక్క ప్రతి లావాదేవి ఒక బ్యాంకు నుంచి వేరే బ్యాంకుకి రిజర్వు బ్యాంకు ద్వారా మాత్రమే జరుగుతుంది. కాబట్టి, మనం చేసే ప్రతి లావాదేవి వివరాలు కేంద్ర ప్రభుత్వానికి, అంతే కాకుండా, "ఈ-రూపీ" ని మానిటర్ చేసే డేటా కంపెనీలకి కూడా తెలుస్తాయి. **దీనితో మన దైనందిన విషయాల గోప్యత / ప్రైవసీ కి భంగం కలుగుతుంది.**

అయితే, దీని కన్నా ముఖ్యమైనది, **డిజిటల్ కరెన్సీ వల్ల ఎందుకు భయ పడాలి అంటే, అది ప్రోగ్రాం చేయబడిన కరెన్సీ.** ఉదాహరణకి మీరు మీ డబ్బులు ఎక్కడ వాడవచ్చో, ఎలాంటి వస్తువులు, లేదా ఎలాంటి షాపులో కొనవచ్చో వంటి సాఫ్ట్ వేర్ ప్రోగ్రామింగ్ ఈ డిజిటల్ కరెన్సీ లో నిక్షిప్తం చెయ్యొచ్చు. మీరు మీ ఇంటినుంచి ఎంత దూరంలో ఉన్న షాపులో కొంటున్నారో, మీరు టీకా వేస్కున్నారో లేదో, వంటి విషయాల పైన మీ డబ్బులు మీరు వాడుకోగలరా లేదా అనేది నిర్ణయిస్తారు.

అంతే కాదు, ఒక వేళ మీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కామెంట్స్ చేసినా, గవర్నమెంట్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడినా, ధర్నాలు చేసినా, మీ డిజిటల్ రూపీ బ్లాక్ అయిపోగలదు. ఇది అమలు చేసేందుకు, ప్రతి చోటా ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ స్థాపిస్తున్నారు.

ఇప్పటికే మనం చూస్తున్నాం, స్కూళ్ళలో, కాలేజీల్లో, ఆఫీసుల్లో, ఎయిర్ పోర్టులలో(digi-yatra), అపార్ట్ మెంట్లలో ఈ ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ పెట్టేసారు. అధార్ ని ప్రతి ఒక్క దానికి లింక్ చేస్తున్నారు, అలాగే బ్యాంకు, పాన్ కార్డు, వోటర్ కార్డు అన్ని లింక్ చేస్తున్నారు. ప్రతి ఒక్క చోట మనపైన నిఘా పెడుతున్నారు. చైనాలో ఇప్పటికే ఈ ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్ వేర్ ద్వారా ప్రజలకి ఒక సోషల్ క్రెడిట్ సిస్టం పెట్టారు. ప్రజలపై 24 గంటలు నిఘా పెట్టి, వారికి సోషల్ క్రెడిట్ ఇస్తారు. సోషల్ క్రెడిట్స్ బాగుంటే, అంటే మనం ప్రభుత్వం చెప్పినట్టు చేస్తే, మన డిజిటల్ కరెన్సీ పని చేస్తుంది. లేక పోతే, పని చెయ్యదు.

**అంటే ఇక ప్రజా స్వామ్యం ఉండదు.**

**ఇది ఊహించండి: నోట్ల రద్దు అయినప్పుడు మనం ఎటువంటి బాధలు పడ్డామో, మనకే తెలుసు. రేపు మన వద్ద నగదు లేక, మన బ్యాంకులో ఉన్న డబ్బులు మనకి పని రాకుండా పోతే అప్పుడు మన పరిస్థితి ఏంటి ?**

ఇదే కాదు, ఈ డిజిటల్ కరెన్సీకి ఎక్స్పైరీ డేట్ అంటే నిర్ణీత గడువు తేది ఉంటుంది. అంటే, ఇప్పుడు మన వద్ద డబ్బులు ఉంటె, మనం దాచుకుంటాం, బ్యాంకు లో పెట్టుకుంటాం. అది మనకి కావలసినప్పుడు బ్యాంకు నుంచి కాష్ రూపంలో తీసుకుంటాం. **ఈ డిజిటల్ కరెన్సీ వచ్చాక ఇక కాష్ ఉండదు.** మీ డబ్బులు ఈ- రూపీ గా బ్యాంకు లో ఉంటాయి. కాని ఆ డిజిటల్ రూపాయలు మీరు నిర్ణీత సమయంలో అంటే ఒక ఏడాదిలో వాడుకోక పోతే ఆ రూపాయలు ఇంక పనికి రావు.

**మరి మనం ఎన్నుకున్న ప్రభుత్వాలు ఎందుకు ఇలా చేస్తున్నాయి?** ఎందుకంటే, గత కొన్ని దశాబ్దాలుగా మన దేశానికి అప్పులిచ్చి, మన దేశంలో మనం ఎం చెయ్యాలో నిర్ణయిస్తున్నది, వరల్డ్ బ్యాంకు, ఐ ఎం ఫ్, వంటి అంతర్జాతీయ సంస్థలు, వాటి వెనుక ఉన్న బహుళ జాతి సంస్థలు, బిల్ గేట్స్, క్లాస్ శ్వాబ్, జార్జ్ సోరోస్ వంటి ప్రపంచంలోని అత్యంత సంపన్నులు. వీళ్ళు నిర్ణయించిన ప్రణాళికలవల్లె ఈ రోజు వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, చిల్లర వర్తకం మూతపడటం, వంటివి జరిగాయి, జరుగుతున్నాయి. వీళ్ళు నిర్ణయించిన ప్రకారమే WHO కుడా ప్రపంచ వ్యాప్తంగా లాక్ డౌన్లు పెట్టి అందరికి టీకాలు వేయించాలని అన్ని దేశాలని శాసించింది. ఇది కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచం మొత్తం చేస్తున్నారు. ఇది ఒక కొత్త విశ్వ వ్యవస్థ (న్యూ వరల్డ్ ఆర్డర్ ) / ఒక ప్రపంచ ప్రభుత్వాన్ని (వన్ వరల్డ్ గవర్నమెంట్ ) స్థాపించడానికి చేస్తున్న కుట్రలో భాగం. ప్రపంచ ప్రభుత్వం అంటే, ఇక ఏ దేశానికీ సార్వభౌమత్వం ఉండదు. ఇప్పటికే ఎంతో కోల్పోయాం. ఇక ఇప్పుడు, అ ఉన్న కొద్ది స్వతంత్రం కుడా కోల్పోతాము. "ఈ రూపీ" కి ఓకే చెప్తే, మన స్వేచ్ఛ ని పూర్తిగా కోల్పోయి, బానిసలమవుతాం!

- కాబట్టి CBDC ని వ్యతిరేకించండి !
- మీ దైనందిన జీవితంలో వీలయినంత కాష్ వాడండి !
- మాకు డిజిటల్ కరెన్సీ వద్దు అని మన ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డు రాయండి, ట్వీట్ చెయ్యండి, ఫేస్ బుక్ లో రాయండి...ఈ విషయాలన్నీ అందరికి తెలియచేయ్యండి!

**మేల్కొనండి! పరిస్థితి చేయి దాటక ముందే మీ నిరసన తెలియచెయ్యండి!**

## జాగో! ఇండియా! జాగో !

**ప్రజా ప్రయోజనం కోసం జారి చేసినవారు:**

**అవేకేన్ ఇండియా మూవ్మెంట్ – తెలంగాణా చాప్టర్**

సంప్రదించండి: 9985522914, 7995792102, 9030628290